
నాంపల్లి : మండల కేంద్రంలోని గాంధీజీ స్కూల్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు


నకిరేకల్ : పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు


నల్లగొండ రూరల్ : నల్లగొండలోని న్యూస్ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

# పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు

మిర్యాలగూడ, అక్టోబర్ 12: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. దాంతో పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది. రేపటి నుంచి అన్ని పాఠశాలలకు దసరా సెలవులు ప్రారంభం కానుండడంతో విద్యార్థులు సంబురాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.


వేములపల్లి : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో బతుకమ్మలతో విద్యార్థినులు


మిర్యాలగూడ : బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న సెయింట్‌జాన్స్ హైస్కూల్ విద్యార్థినులు, ఉపాధ్యాయులు


నల్లగొండ : పట్టణంలోని సాగర్ ఎక్స్‌రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థినులు


తిరుమలగిరి(సాగర్) : మండల కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న చిన్నారులు


నిడమనూరు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బతుకమ్మలతో ఉపాధ్యాయులు, విద్యార్థినులు


త్రిపురారం : బాబుసాయిపేట పాఠశాలలో బతుకమ్మ సంబురాలు


మర్రిగూడ : కేజీబీవీలో బతుకమ్మలతో ఉపాధ్యాయులు, విద్యార్థినులు


మాడ్గులపల్లి : కుక్కడం పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

## తాగిన మైకంలో తండ్రిపై దాడి

### • చికిత్స పొందుతూ మృతి

పెద్దవూర, అక్టోబర్12 : తాగిన మైకంలో కొండుకు తండ్రిపై దాడి చేసి హత్య చేసిన ఘటన పెద్దవూర మండలంలోని పోతునూర్ గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ అజ్మీర రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. పోతునూర్ గ్రామానికి చెందిన బొడ్డు రాజాబాబు లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఐదు సంవత్సరాల క్రితం భార్యతో గొడవ పడడంతో ఆమె పిల్లలను తీసుకొని తన తల్లిగారింటికి వెళ్లి పోయింది. అప్పటి నుంచి పోతునూర్ గ్రామంలో తల్లిదండ్రుల వద్ద ఉంటున్నాడు. మద్యం సేవించి తరచూ తల్లిదండ్రులతో గొడవపడేవాడు. బుధవారం రాజాబాబు ఇంట్లో ఉండగా భార్యా పిల్లలను తీసుకు రావాలని తండ్రి వెంకటయ్య హితబోధ చేశాడు. ఈ విషయమై రాజాబాబు తండ్రి వెంకటయ్యతో గొడవకు దిగి రాయితో అతడిని బలంగా కొట్టడంతో పాటు ఎత్తి పక్కనే ఉన్న సీసీ రోడ్డుపై పడేశాడు. దాంతో వెంకటయ్య (55) తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు కమలానెహ్రూ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి హైదరాబాద్ గాంధీ దవాఖానకు తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మైనార్టీ గురుకుల విద్యార్థులు


రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

గుర్రంపోడు,అక్టోబర్ 12: మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో ఉన్న మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మహ్మద్ ఫారూక్ తెలిపారు. గురువారం కళాశాలలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కళాశాలకు చెందిన పి. సాయి మనోజ్, పి. నితిన్ ఈ నెల 16,17,18,19 తేదీల్లో సంగారెడ్డిలో జరుగబోయే అండర్ -19 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థులు పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని సూచించారు. విద్యార్థులను అభినందించిన వారిలో పీఈటీ షేక్ జావిద్, డిప్యూటి వార్డెన్ షేక్ సయ్యద్‌మియా, అధ్యాపకులు ఉన్నారు.

## వ్యక్తులను కించపరిచే పోస్టులు పెడితే చర్యలు : ఎస్ఐ


మాట్లాడుతున్న ఎస్ఐ గోపాల్‌రావు

నిడమనూరు, అక్టోబర్ 12 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలో వ్యక్తులను కించపరుస్తూ పోస్టులు పెట్టే వారిపపై కఠిన చర్యలు తీసుకుంటామని నిడమనూరు ఎస్ఐ జె. గోపాల్‌రావు హెచ్చరించారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీలు, వ్యక్తులను అవమానించేలా పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామన్నారు. అలాంటి పోస్టులకు గ్రూప్ అడ్మిన్లు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఒక వేళ ఎవరైనా అలాంటి పోస్టులు పెడితే అడ్మిన్లు వెంటనే తొలగించాలని సూచించారు.